## లావణ్యతో టచ్‌లో లేక 7 ఏళ్లు అయ్యింది

# : రాజ్ తరుణ్



టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్ లావణ్య కేసులో సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇప్పటికే లావణ్యను నేను మోసం చేయలేదు. తానే నన్ను మోసం చేసిందంటూ రాజ్ తరుణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరిన్ని సంచలన విషయాలను మీడియా ముందు రాజ్ తరుణ్ వెల్లడించాడు. తాను హైదరాబాద్‌కు వచ్చినప్పుడు మొదట సహాయం చేసింది లావణ్యనే. అందుకే తాను నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా తట్టుకున్నాను.ఎప్పుడైతే లావణ్య డ్రగ్స్ తీసుకోవడం మొదలుపెట్టిందో అప్పుడే తన లిమిట్స్ తను దాటిపోయింది. నేను సిగరెట్ మద్యం తీసుకుంటాను కానీ డగ్స్ ఎప్పుడు తీసుకోలేదు. లావణ్యకు నా డబ్బులు కావాలి అందుకే ఇలాంటి స్టోరీలు అల్లుతుంది. మస్తాన్ సాయి అనే వ్యక్తితో లావణ్యకు రిలేషన్ ఉంది. వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోవాలి అని కూడా అనుకున్నారు. లావణ్యతో నేను 2017 నుంచి దూరంగా ఉంటున్నాను. లావణ్యకు నాకు 7 ఏళ్ల నుంచి శారీరకంగా సంబంధం లేదు. నా పరువు పోతుందనే ఇన్ని రోజుల నుంచి సైలెంట్‌గా ఉన్నాను. లావణ్య మోసం చేసింది కాబట్టే మస్తాన్ సాయి ఆమెపై కేసు పెట్టాడు.

నటి మాల్వి మల్హోత్రాపై లావణ్య చేస్తున్న వార్తలు అవాస్తవం. మాల్వి మల్హోత్రా నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. మాల్వి మల్హోత్రా నేను కలిసి తిరగబడరా సామీ అనే సినిమాలో నటించాం. ఆ సినిమా వరకే మా రిలేషన్. లావణ్య కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తుంది.

## సినిమా టికెట్ ధరలపై 'కల్కి 2898 ఏడీ'

# నిర్మాత స్పెషల్ పోస్ట్

'కల్కి 2898 ఏడీ' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్నారు వైజయంతి మూవీస్ నిర్మాత చలసాని అశ్వనీదత్. ఆయన నిర్మాణంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వచ్చిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే.



ఇప్పటివరకు రూ.700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాపై టికెట్ల రేట్ల విషయంలో సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్లు పెంచుకునే అవకాశాన్ని ప్రభుత్వాలు ఇవ్వడం మంచి నిర్ణయమని చెప్పిన అశ్వనీదత్.. ఈ పెంపు వల్ల బ్లాక్ టికెటింగ్ తగ్గుతుందని తద్వారా తెలుగు సినిమా పరిశ్రమకు మంచే జరుగుతుంది అని చెప్పారు. అయితే ఈ విషయంపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి ప్రతి సినిమాకు 'టికెట్ రేట్లు పెంచి నిర్మాతలు దండుకుంటున్నారు' అని కామెంట్లు చేస్తున్నారు. ఈ వివాదం ఇంకా ముదురుతుండడంతో తాజాగా దీనిపై అశ్వనీదత్ క్లారిటీ ఇచ్చాడు.అశ్వనీదత్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో.. ఇటీవల నేను ఇచ్చిన ఇంటర్వ్యూలో టికెట్ రేట్ల పెంపుదల గురించి అనవసరపు అపోహలకు వస్తున్నాయి "సినిమా టికెట్ల రేట్ల పెంపుదల కోసం ప్రతీసారి ప్రభుత్వం చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఓ శాశ్వతమైన ప్రతిపాదన చేయాలన్నది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి అభిలాష. నిర్మాతలంతా కూర్చుని, కూలంకుషంగా చర్చించుకొని, సినిమా బడ్జెట్‌ను బట్టి టికెట్ రేట్లు ఎంత వరకూ పెంచుకోవచ్చు, అది ఒక వారమా? 10 రోజులా ? అనే విషయంపై నిర్మాతలు ఒక నిర్ణయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తాను స్వయంగా చర్చిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అన్ని వర్గాల వారికి, ప్రేక్షకులకి ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని కలిసికట్టుగా తీసుకొందామని పవన్ కళ్యాణ్ సూచించారు. ఆయన నిర్మాతలందరికీ అండగా ఉంటానని మాట ఇచ్చారు అంటూ తెలిపాడు.

## నందమూరి కళ్యాణ్‌రామ్ బర్త్‌డే స్పెషల్..

### 'బింబిసార' ప్రీక్వెల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది

చాలా కాలం తర్వాత 'బింబిసార'తో కమర్షియల్ విజయాన్ని అందుకున్నాడు నందమూరి కళ్యాణ్‌రామ్. 2022 ఆగస్టు నెలలో విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ళ సునామీని సృష్టించింది. కళ్యాణ్‌రామ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన మూవీగా రికార్డు క్రియేట్ చేసింది. కేవలం మూడు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుని కాసుల వర్షాన్ని కురపించింది. ఫైనల్ రన్‌లో దాదాపు రూ.65 కోట్లు కలెక్ట్ చేసింది. అయితే ఈ సినిమా విజయం సాధించిన అనంతరం మూవీకి ప్రీక్వెల్ ఉంటుందని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రీక్వెల్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. నేడు కళ్యాణ్‌రామ్ బర్త్ డే. ఈ సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ..



చ%చీఖ=%22 అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌పై తిగర్తల సామ్రాజ్యాన్ని బింబిసార కంటే వందల ఏళ్ళ ముందు పాలించిన పురాణ పురుషుడి ధర్మగాథను చూడడానికి సిద్ధంగా ఉండండి అంటూ మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ ప్రీక్వెల్ తిగర్తలా సామ్రాజ్యాన్ని నిర్మించిన అసలు యోధుడి కథతో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. బింబిసార సినిమాను దర్శకత్వం వహించిన వశిష్ట ఈ సినిమాకు దూరం కాగా.. కొత్త దర్శకుడు అనిల్ పాదురి ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. కోసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నాడు. ఈ సినిమాపై మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌లో సోనూసూద్ సందడి..

## ఎలాంటి సాయం కావాలన్నా చేస్తా అంటూ హామీ



గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు కుమారి ఆంటీ . హైదరాబాద్ లోని మాదాపూర్‌లో రోడ్డు పక్కన ఓ ఫుడ్ స్టాల్ నడుపుతున్న ఈమె సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఆమె చెప్పిన 'మీది మొత్తం రూ.1000 అయ్యింది. రెండు లివర్లు ఎక్స్‌ట్రా' అనే డైలాగ్ ఎంత ఫేమస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటి నుంచి యూట్యూబర్లు, సినీ తారలు ఆమె ఫుడ్ స్టాల్ వద్దకు క్యూ కడుతున్నారు. తాజాగా కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌లో ప్రముఖ స్టార్ నటుడు సోనూసూద్ సందడి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఐటీసీ కోహినూర్ పక్కన స్ట్రీట్ ఫుడ్ అమ్ముతున్న కుమారి ఆంటీ వద్దకు వెళ్లిన సోనూసూద్ అక్కడున్నవారందరినీ సర్ప్రైజ్ చేశారు. కుమారి ఆంటీని కలిసి శాలువాతో సత్కరించి బోకే ఇచ్చారు. అనంతరం ఆమెతో సరదాగా మాట్లాడారు. పంచ్‌లు వేస్తూ అక్కడున్న వారిని నవ్వించారు. ఫుడ్ సర్వ్ చేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు కుమారీ ఆంటీ బెస్ట్ ఉదాహరణగా సోనూ సూద్ అభివర్ణించారు. భవిష్యత్తులో ఎలాంటి సాయం అవసరమైన చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కుమారి ఆంటీని సోనూ సూద్ కలిసిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.



# లావణ్యకు వేరే వ్యక్తితో ఎఫైర్ ఉంది..

# అందుకే వదిలేశా

## : రాజ్ తరుణ్

టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తనని మోసం చేశాడంటూ అతని ప్రేయసి లావణ్య పోలీసులకు కంప్లయింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి వదిలేసి వెళ్లిపోయాడని లావణ్య నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తాము విడిపోవడానికి కారణం ఓ సినీ నటి కారణమని.. రాజ్ తరుణ్‌ను వదిలేకపోతే చంపేసి బాడీ కూడా మాయం చేస్తున్నారని సినీ నటితోపాటు ఆమె సోదరుడిపై ఫిర్యాదు చేసింది లావణ్య. అయితే ఈ వ్యాఖ్యలపై తాజాగా రాజ్ తరుణ్ స్పందించాడు.లావణ్యను నేను మోసం చేసిన మాట అవాస్తవం. లావణ్యతో నేను ఇంతకుముందు రిలేషన్‌లో ఉన్నాను. కానీ లావణ్య డ్రగ్స్ వాడడం మొదలుపెట్టింది. అదే కాకుండా వేరే అబ్బాయితో లావణ్య



రిలేషన్‌షిప్‌లో ఉంది. కన్న తండ్రిని కూడా లావణ్య మోసం చేసింది. ఇంట్లో ఉంటునే నన్ను టార్చర్ పెట్టింది. అందుకే లావణ్య టార్చర్ భరించలేకపోయా.. లావణ్యను నేను మోసం చేయలేదు. తానే నన్ను మోసం చేసింది. అందువలనే నేను జీవితంలో పెళ్లి చేసుకోవద్దు అనుకుంటున్నా అంటూ రాజ్ తరుణ్ వెల్లడించాడు.అంతకుముందు లావణ్య తన ఫిర్యాదులో.. పదకొండేళ్లుగా రాజ్‌తరుణ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నా. గుడిలో కూడా పెళ్లి చేసుకున్నాం. కానీ తన సినిమాలో నటిస్తోన్న హీరోయిన్‌తో అఫైర్ పెట్టుకొని నన్ను వదిలేశాడు. 3 నెలల క్రితం రాజ్ తరుణ్ ఇంటి నుంచి వెళ్లిపోయి దూరంగా ఉంటున్నాడు. రాజ్ తరుణ్‌ను వదిలేయకపోతే చంపేసి బాడీ కూడా మాయం చేస్తామని బెదిరిస్తున్నారు. రాజ్ తరుణ్ నా ప్రపంచం..రాజ్ తరుణ్ నాకు కావాలి. నాకు న్యాయం చేయాలి.



## ఇంతకీ రష్మిక మందన్నా ట్రాలీ బ్యాగ్‌లో ఏముంది..

### కుబేర ఫస్ట్ లుక్ గ్లింప్స్ వైరల్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి కుబేర టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. అక్కినేని నాగార్జునకీలక పాత్ర పోషిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అనే క్యాప్షన్‌తో చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది.తాజాగా రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ గ్లింప్స్ చేశారు. నిర్మానుష్యంగా ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లిన రష్మిక గుంతలో పూడ్చిపెట్టిన ట్రాలీ బ్యాగ్‌ను బయటకు తీయగా.. డబ్బుతో నిండి ఉంది. ఇంతకీ రష్మిక ఆ బ్యాగ్‌ను ఎక్కడికి తీసుకెళ్లిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న కుబేర ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఇటీవలే ధనుష్, నాగార్జున, రష్మిక టీం ముంబై షెడ్యూల్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. జుహూ బీచ్‌లో ధనుష్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించగా.. ఈ విజువల్స్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com